## క్లుప్తంగా

### నేడు ఇఫ్తార్ విందు

కంభం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కూరగాయల మార్కెట్‌లో ఎంజీ బ్రదర్స్ సర్దార్ అలిఖాన్, ఎంఏ గఫార్ అలిఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ముస్లింలు తప్పని సరిగా ఇఫ్తార్ విందుకు హాజరు కావాలని కోరారు.

### నేడు గుంటి గంగా భవాని తిరునాళ్ల


అమ్మవారి మూలవిరాట్

తాళ్లూరు: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన గుంటి గంగా భవాని ఆలయం 98వ వార్షికోత్సవ తిరునాళ్లను శనివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. తాళ్లూరు మండలంలోని తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలో ఉన్న ఈ ఆలయంలో ప్రతి ఏడాది చైత్రమాసం బహుళ విధియనాడు వైభవంగా తిరునాళ్లు నిర్వహిస్తారు. ఈ ఏడాది తిరునాళ్లలో 11 విద్యుత్ ప్రభలను పలు రాజకీయ పార్టీల మద్దతుదారులు ఏర్పాటు చేస్తున్నారు. అందులో వైఎస్సార్ సీపీకి చెందిన వారివి ఏడు ప్రభలు ఉండగా, టీడీపీ రెండు, జనసేన పార్టీ మద్దతుదారులు రెండు ఏర్పాటు చేస్తున్నారు. దర్శి డీఎస్పీ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు డీఎస్పీలు, ఏడుగురు సీఐలు, 30 మంది ఎస్సైలు, మూడు ప్రత్యేక పార్టీలతో దాదాపు 600 మంది బందోబస్తు నిర్వహించనున్నట్లు దర్శి సీఐ రామకోటయ్య తెలిపారు. ఏపీఎస్‌ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

## ‘జగనన్నే మా భవిష్యత్తు’ను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్


వృద్ధుడికి పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి టౌన్: కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘జగనన్నే మా భవిష్యత్’ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో ప్రతిష్టాత్మకంగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు ప్రతి గడపకు గృహసారథులు, గ్రామ/వార్డు సచివాలయ కన్వీనర్లు సందర్శించి గత ప్రభుత్వంతో పోల్చుతూ..ప్రజామద్దతు కోరాలన్నారు. ప్రజల అనుమతితో గృహాలు, మొబైల్స్‌కు స్టిక్కర్లు అంటిస్తారని చెప్పారు. అనంతరం 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి కుటుంబం తలుపు తట్టి ప్రజామద్దతు కూడగట్టాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర దేవాంగులు కార్పొరేషన్ చైర్మన్ బి.సురేంద్ర, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు ఎంపీపీలు సుధా అచ్చయ్య, ఎస్ఎస్ బ్రహ్మానందరెడ్డి, తాటికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు, దొనకొండ జెడ్పీటీసీలు మారం వెంకటరెడ్డి, సుధాకర్‌బాబు, జిల్లా యూత్ అధ్యక్షుడు జి.శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవప్రసాద్, సాంస్కృతి విభాగం అధ్యక్షుడు షేక్ సైదా, కౌన్సిలర్లు వీసీరెడ్డి, మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, బాబు, జేసీఎస్ కన్వీనర్లు ఎదురు కోటిరెడ్డి, బత్తిన వెంకటేశ్వర్లు, యాడిక శ్రీనివాసరెడ్డి, మేడికొండ జయంతి, గోను నారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, డగ్లస్ పాల్గొన్నారు.

దర్శి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని పేదలకు చేసిన మేలును వివరించేందుకే వైఎస్సార్‌సీపీ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలో బాలాజీ వెంచర్ వద్ద శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి నివాసానికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలు, సీఎం చెప్పాడంటే చేస్తాడంతే అంటూ వివరించారు. గతంలో చంద్రబాబు చేసిన మోసాలు వివరించి నిన్ను నమ్మం బాబు..అంటూ ప్రజలతో చెప్పించారు. అనంతరం ప్రజా మద్దతు పుస్తకాన్ని అందించి అందులో వారి అభిప్రాయాలతో పూరించారు. అనంతరం వారి అనుమతితో వాల్‌కు, సెల్‌కు స్టిక్కర్లు అంటించారు. తొలుత ఎమ్మెల్యేకు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

దొనకొండ: జగనన్నే మా భవిష్యత్తు..జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నిర్వహించారు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశాల మేరకు దొనకొండ మండల కేంద్రంలో మండల సచివాలయాల కన్వీనర్ గుంటు పోలయ్య ఆధ్వర్యంలో సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, మండల నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలో శుక్రవారం ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, సర్పంచ్ చిత్తూరి హారిక, సచివాలయాల మండల కన్వీనర్ రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు గుమ్మా యల్లేష్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి తేడా ఏమిటో తెలియజేసే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజా మద్దతు సర్వేలో భాగంగా ప్రశ్నలు అడిగి పీపుల్స్ సర్వే చేశారు. అనంతరం ప్రజల అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్‌లు అంటించే కార్యక్రమం చేపట్టారు.

## పేదలకు అండగా జగనన్న

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్


ఎమ్మెల్యే మద్దిశెట్టిని సన్మానిస్తున్న మహిళలు

కురిచేడు: రాష్ట్ర ప్రజలకు అండగా ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఉన్నారని, ఎటువంటి సందేహం లేకుండా ధైర్యంగా ఉండాలని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కురిచేడు-2 సచివాలయంలోని ఎస్ఎస్‌పీ కాలనీలో శుక్రవారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి గడచిన మూడేళ్లలో చేకూరిన లబ్ధి గురించి ఆరా తీశారు. ఎస్ఎస్‌పీ కాలనీలో ఆయన ప్రజలతో మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే వేణుగోపాల్ మాట్లాడుతూ ఎవరూ ఎటువంటి సమస్యకు భయపడాల్సిన పని లేదని, ప్రతి అధికారి, ప్రజాప్రతినిధి ప్రజల సేవకో సమే ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను కాలనీ ప్రజలు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, దర్శి ఏఎంసీ వైస్ చైర్మన్ కె. నాగేశ్వరరావు, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, ఎంపీటీసీలు బుల్లం వెంకటనర్సయ్య, కానాల శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ వడ్డె మాలకొండయ్య, కల్లూరు సర్పంచ్ నక్కా రామకృష్ణ, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, ఇందూరి సుబ్బారెడ్డి, సిద్ధి వెంకటరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, బాలకోటయ్య, బెల్లం చంద్రశేఖర్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అంబె సుబ్బారెడ్డి, గోదల సుబ్బారెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, సాదం నాసరయ్య, కొలూరి నరసింహులు, దాసరి రమేష్, నిమ్మకాయల రాజయ్య, కండె గంగయ్య, అంకె కృష్ణ, మాదిరెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి సహకరించాలి

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

రాచర్ల: ఆలయాభివృద్ధి నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కోరారు. మండలంలోని జేపీ చెరువు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి కల్యాణ ప్రాంగణంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. తిరుమల, తిరుపతి దేవస్థానం, దేవదాయ ధర్మాదాయశాఖల ద్వారా రూ.4 కోట్లు మంజూరు చేశారన్నారు. అంతేగాక స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు తన వంతుగా ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. ఆలయా నిర్మాణానికి రూ.10 లక్షలు ఇచ్చిన వారికి ప్రతి సంవత్సరం స్వామి వారి కల్యాణంలో కూర్చొనేందుకు చర్యలు తీసుకుంటారని వివరించారు. దేవస్థానం చైర్మన్ కన్నసాని చిన్న ఓబులేసు, కార్య నిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్దాం.. మంచిని చెబుదాం

● వైఎస్సార్ సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే కేపీ పిలుపు
● ‘మా నమ్మకం నువ్వే జగన్’ పై సమీక్ష


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వారికి చేకూరిన మేలును వివరిద్దామని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ వరకు ప్రజా ప్రతినిధులు, వార్డు అధ్యక్షులు, వలంటీర్‌లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు, ముఖ్య నాయకులంతా కలిసి ప్రతి గడపకూ వెళ్లి టీడీపీ పాలనకు, జగనన్న ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని వివరించాలని సూచించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజెప్పాలన్నారు. జగనన్న నాలుగేళ్ల పాలనలో సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు సంతృప్తి చెందితే మిస్డ్ కాల్ ద్వారా ఆమోదం తీసుకోవాలని, ఇంటి యజమానుల అనుమతితో స్టిక్కర్ అంటించాలని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి షంషీర్ అలీ బేగ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు కేవీ రమణారెడ్డి, కొండయ్య, సవ్వాని యంకమ్మ, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్, మార్కాపురం, తర్లుపాడు, కేకేమిట్ల, పొదిలి మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు అరుణ చెంచిరెడ్డి, భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, మురళీకృష్ణాయాదవ్, నారు బాపన్‌రెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, హనీమూన్ శ్రీనివాసరెడ్డి, జి.శ్రీనివాసులు, చెన్నారెడ్డి, కళ్లం సుబ్బారెడ్డి, టి.బాలసుబ్బారావు, జి.నాగేంద్రరెడ్డి, వినోద్, సంజీవరెడ్డి, రంగారెడ్డి, కొండలు, ఉత్తమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సాహంగా ప్రారంభమైన ‘మా నమ్మకం నువ్వే జగనన్న’**

మార్కాపురం: స్థానిక 19వ వార్డులో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో ‘మా నమ్మకం నువ్వే జగనన్న’ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తోటవారి వీధి, బృందావన్ అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ పార్క్ ప్రాంతాల్లో పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను కలిశారు. పథకాలు అందుతున్నాయా అని మెట్టెల రమణమ్మ అనే మహిళలను ఎమ్మెల్యే ప్రశ్నించగా ఇంటి స్థలంతోపాటు వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి తదితర పథకాలు వర్తించాయని సంతోషంగా చెప్పింది. మళ్లీ జగనే సీఎం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న నాలుగేళ్ల పాలనలో ప్రతి ఒక్కరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు. రాజకీయ సిఫార్సులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దకుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మెన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మెన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు రవిచంద్ర, బొగ్గరపు శేషగిరిరావు, పార్టీ కౌన్సిలర్లు, సతీష్, వై రంగయ్య, డి.ఉత్తమ్ కుమార్, బాబీ, చెన్నారెడ్డి, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, చిన్న, దొడ్డా భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం పలు రంగాల్లో అభివృద్ధి చెందిందని మండల సచివాలయ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండలంలోని పలు పంచాయతీల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన పథకాలు అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌ఓ వాసు, సచివాలయ కన్వీనర్‌లు సుందరరావు, నాగమ్మ, గంగరాజు, చిన్ని, నారాయణ నాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

## జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. రాచర్ల రోడ్డులోని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం గురించి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంటే టీడీపీ మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో పార్టీ, నాయకుల్లో నుంచి వచ్చింది కాదని, అది ప్రజల గుండెల్లో నుంచి వచ్చిన కార్యక్రమమన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు బంగారు శ్రీనయ్య, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, గిద్దలూరు జెడ్పీటీసీ బుడతా మధుసూదన్‌రావు, కొమరోలు జెడ్పీటీసీ వెంకట నాయుడు, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపిక, అర్ధవీడు మాజీ ఎంపీపీ రవి కుమార్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు గోన రంజీత్‌కుమార్, డాక్టర్ భూమా నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే


వై.పాలెంలో సందేశం ఇస్తున్న మంత్రి సురేష్


పొదిలిలో శిలువ మోస్తూ..

దొనకొండ: మండలంలో పలు గ్రామాల్లో క్రైస్తవులు శుభ శుక్రవారం సందర్భంగా ఉపవాసాలతో ప్రార్థనలు జరుపుకున్నారు. ఉదయం నుంచి పిల్లలు, పెద్దలు భక్తి శ్రద్ధలతో చర్చిల్లో ప్రార్థనలు చేశారు. దొనకొండలో ఏబీఎం, ఆర్‌సీఎం, బెరాకా, కల్వరి, సీఎస్ఐ, లూథరన్ చర్చిల్లో దైవ సేవకులు దైవ సందేశాన్ని అందించారు. ఆర్‌సీఎం చర్చ్ ఫాదర్ స్టనిస్లాస్, ఏబీఎం చర్చి పాస్టర్ డి.ప్రభుదాస్ గుడ్‌ఫ్రైడే ప్రాముఖ్యతను వివరిస్తూ ఏసు క్రీస్తు నరులను రక్షించేందుకు పాపం,శాపం నుంచి విముక్తి పొందేందుకు ప్రవచనాలు నెరవేర్చేందుకు కల్వరి శిలువయ్యారని బోధించారు.

గిద్దలూరు రూరల్: పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్, కుమ్మరాంకట్ట సెంటర్తో పాటు పలు వీధుల్లో క్రైస్తవులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లబ్ రోడ్డులోని చర్చి సమీపంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ఫాదర్ క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు.

**లోక రక్షకుడు ఏసుక్రీస్తు**

కొనకనమిట్ల: గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని శుక్రవారం కొనకనమిట్ల, గొట్లగట్టు, ఎదురాళ్లపాడు, వద్దిమడుగు, పెదారికట్ల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని సువార్తికులు గొంగటి కిషోర్‌కుమార్, జాన్, మారం రెడ్డి కాశిరెడ్డి సూచించారు.

**పొదిలిలో..**

పొదిలి సెంటినరీ తెలుగు బాపిస్టు చర్చి పాస్టర్స్ జి.సురేష్‌కుమార్, జాన్‌విక్టర్, కమిటీ సభ్యులు వసంత కుమార్, శ్యామ్‌కిరణ్, రవీంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పొదిలి పురవీధుల్లో ఏసుక్రీస్తు శిలువ మోసి భక్తిని చాటుకున్నారు.

యర్రగొండపాలెం: జీసెస్ మార్గం అనుసరనీయమని, క్రైస్తవ మతం అనేది విశ్వాసం, జీవనశైలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా స్థానిక తెలుగు బాప్టిస్టు చర్చి, లూథరన్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సందేశం ఇస్తూ జీసెస్ మరణించే ముందుగా తన గురించి, తన తల్లి గురించి, శిష్యుల గురించి ఆలోచించలేదని, తనకు శిలువ వేసే వారికి ఏమీ తెలియదని, వారిని క్షమించాలని దైవ ప్రార్థన చేసిన గొప్ప ప్రవక్త అని కొనియాడారు. ఆయా చర్చిల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి సురేష్ హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, సంఘ కాపరులు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ జాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కాలేజీ రోడ్డులో మజ్జిగ అందించారు. తర్లుపాడు ప్రభుత్వ వైద్యురాలు ప్రతిభ, మున్సిపల్ మంత్రి పీఏ వినుకొండ శ్యాంప్రసాద్, యూత్ ఫోరం అధ్యక్షులు చిట్టెం రాజేష్, రోజ్ లీడియా, పాస్టర్లు పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


గిద్దలూరులో..


దొనకొండలో..

## సంక్షిప్తంగా

### తెప్పోత్సవానికి ఏర్పాట్లు పూర్తి


తెప్పోత్సవానికి సిద్ధంగా ఉన్న తెప్ప

రాచర్ల: దేవస్థానం సమీపంలోని నీటి గుండంలో శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే నెమలిగుండ్లరంగనాయకస్వామి తెప్పోత్సవానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి తెలిపారు. తెప్పోత్సవం నిర్వహించే సమయంలో నీటిగుండం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

### బళ్లారి వెళ్లి పింఛన్ ఇచ్చిన వలంటీర్

కొమరోలు/కంభం: బళ్లారి వైద్యశాలలో చికిత్స పొందుతున్న ద్వారకచర్లకు చెందిన శీలం పిచ్చమ్మకు వలంటీర్ రంగస్వామిరెడ్డి శుక్రవారం పింఛన్ అందజేసి వచ్చాడు. అదే విధంగా కంభం మండలం ఔరంగబాద్ గ్రామానికి చెందిన బీరబోగు స్వరాజ్యలక్ష్మి మూడు నెలలుగా కర్నూలు కిమ్స్‌లో డయాలసిస్ చేయించుకుంటోంది. వలంటీర్ సుబ్బారావు వెళ్లి పింఛన్ డబ్బులు అందజేశాడు.

### వైభవంగా జెండాల పండగ

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడులో నాగుమీరాస్వామి ఉరుసు సందర్భంగా శుక్రవారం జెండాల పండగను అత్యంత వైభవంగా నిర్వహించారు. కొలువైన పీరుకు పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం రైతులు ఎద్దుల బండిపై బిందెలు ఏర్పాటు చేసుకుని గ్రామంలో వీధుల్లో తప్పెట్లు, మేళాలతో ఊరేగింపుగా ఊరి చివరికి బయల్దేరి బిందెలకు మంచి నీటిని నింపుకొని అందులో బెల్లం కలిపి పానకంలా తయారు చేసి భక్తులకు పోసి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక జెడ్పీహెచ్ పాఠశాల బాల బాలికలతో శ్రీరామ కోలాటం అలరించింది. రాత్రి భక్తుల కోసం దాతలు అన్నదానం ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ అధ్వర్యంలో రాత్రి రెండు పాటక చ్చేరీలు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి సమయంలో మకాణంలో కొలువు దీరిన పీరుకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఊరేగింపు చేశారు.

### గుంటి గంగకు చేరిన పావనం

గుంటి గంగ (తాళ్లూరు): గంగా భవాని దేవర పుచ్చకాయల వారి ఇంటి నుంచి కటకంశెట్టి వంశస్తుల ద్వారా బయల్దేరిన పావనం పలు గ్రామాల్లోని భక్తులకు దర్శనమిచ్చింది. పావనం శుక్రవారం గంగా భవాని ఆలయానికి చేరింది. సోమవరప్పాడు, రామభద్రాపురం, తూర్పుగంగవరం గ్రామాల్లో ఉత్సవంగా భక్తులు దర్శించుకొన్నారు. దేవాలయంలో ఆచారాల ప్రకారం పలు కార్యక్రమాలు ముగిసిన అనంతరం సోమవరప్పాడు గ్రామానికి బొల్లావులతో పాటు ఉత్సవంగా తిరిగి తీసుకెళ్లారు. దేవర ఇంటి వద్ద పంచలోహ తొడుగుతో అమ్మవారి విగ్రహాన్ని అలంకంచి బొల్లావులు, నాగ పడిగలతో ఉత్సవంగా శనివారం ఉదయం గుంటి గంగా భవాని ఆలయానికి తరలిస్తారు.

### ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం

కొనకనమిట్ల: గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 104 వాహనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, సర్పంచ్‌లు వి.మురళీకృష్ణ, పి.సుఖ్‌దేవ్, ఎంపీటీసీ కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం గొట్లగట్టు, చినమనగుండం గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్లగట్టు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో షెడ్యూల్ వారీగా వైద్యం అందిస్తామని పేర్కొన్నారు.

### వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేకం


సీతారాములకు పూజలు చేస్తున్న భక్తులు

కొనకనమిట్ల: మండలంలోని పాతపాడులో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా శుక్రవారం శ్రీరాముడి పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. సీతారామ, లక్ష్మణ స్వామి ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగించారు. యువకులు రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, ఆంజనేయస్వామి వేషధారణతో కళశాలు ఎత్తుకుని ఉత్సవంలో పాల్గొన్నారు. ముందుగా ఉభయదాతలు ఆలయంలో ఆకుపూజ నిర్వహించారు.

### స్వామి వారికి ముత్యాలు బహూకరణ



రాచర్ల: మండలంలోని జేపీ చెరువు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి, శ్రీదేవి, భూదేవి కల్యాణం శుక్రవారం నిర్వహించారు. స్వామి వారి కల్యాణ కట్టడిలో కూర్చున్న మార్కాపురం పట్టణానికి చెందిన అచ్యుత ప్రవీణ్‌కుమార్, గీతా దంపతులు స్వామి కల్యాణంలో తలంబ్రాలు వేసేందుకు కిలో ముత్యాలు రూ.18 వేల రూపాయల విలువ చేసే తెల్లటి, ఎర్రవి, ఆకుపచ్చ ముత్యాలు స్వామికి బహూకరించారు.

### క్రికెట్ పోటీలు ప్రారంభం


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ

దొనకొండ: మండలంలోని పోలేపల్లిలో ఎంపీటీసీ యద్దనపూడి జాన్‌మార్క్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండగ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎస్ఐ సైదుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా 30 టీమ్‌లు పాల్గొన్నాయి. ఎస్ఐ సైదుబాబు టాస్ వేసి క్రికెట్ ప్రారంభించారు. ఓ టీమ్‌లో ఎస్ఐ క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.

### అమ్మవారికి లక్ష కుంకుమార్చన

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. పండితులు లక్ష కుంకుమార్చన చేశారు. అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం వచ్చారు. ఆలయ అర్చకుడు ప్రసాదశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ చెన్నకేశవరెడ్డి, ట్రస్ట్‌బోర్డు సభ్యులు లింగయ్య పాల్గొన్నారు.

### జడ్జిగా ఎంపికైన అబ్రహాంకి శుభాకాంక్షలు

కొమరోలు: ఇటీవల జిల్లా జడ్జిగా ఎంపికైన మండలంలోని రెడ్డిచెర్ల గ్రామానికి చెందిన బి.అబ్రహాంకి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీ షేక్ సుభానీ, సొసైటీ అధ్యక్షుడు గజ్జలకొండ వెంకటేశ్వర్లు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం రెడ్డిచెర్లలోని అబ్రహం ఇంటికి వెళ్లి ఆయన్ను అభినందించారు. జెడ్పీటీసీ వెంకటనాయుడు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు అభ్యసించి గొప్ప వ్యక్తిగా ఎదగడం మండలానికే గర్వకారణమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు మోహన్‌రెడ్డి, వెంగయ్యాచౌదరి పాల్గొన్నారు.


అబ్రహాన్ని అభినందిస్తున్న జెడ్పీటీసీ సారె